18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 28 నవంబర్ 2024
పేజీలు : 12

వ్యవసాయంలో దేశంలోనే

# తెలంగాణ టాప్

▶▶ ఇతర దేశాల్లోనూ తెలంగాణ బియ్యానికి డిమాండ్ ▶▶ గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో దోచుకుంది ▶▶ ఉమ్మడి కొందుర్గు మండలంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ▶▶ రెండు రోజుల్లో అర్హులందరికీ రుణమాఫీ ▶▶ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 27): భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో వరి పంట సాగు, దిగుబడి ఎక్కువగా ఉందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన షాద్‌నగర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిగతా 2లో

మణికొండ మున్సిపల్ చెరువులను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

## చిన్న చెరువు, పెద్ద చెరువుపై ఆరా...



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 27): మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్‌లోని చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న ఆనంద హోమ్స్ అంతటితో ఆగకుండా అలాగే రోడ్ నెంబర్ 30లో రోడ్డును ఆక్రమించి 3300 గజాలను ఆక్రమించి సెల్లార్ వేయగా దినిపైన మణికొండ మున్సిపల్ కథనంలో భాగంగా వివిధ పత్రికలలో ప్రభుత్వ భూమి కబ్జాపై వార్తలు రాగా బుధవారం మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్‌లోని చిన్న చెరువు, పెద్దచెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్థానిక కౌన్సిలర్, ఇరిగేషన్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రంగానాథ్ మాట్లాడుతూ మిగతా 2లో



## పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య టెస్టులు చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): జిల్లా లోని ప్రభుత్వ హాస్టల్స్, స్కూల్స్‌లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారము జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయమును పరిశీలించారు. వైద్య అధికారులతో మాట్లాడుతూ... శీత కాలంలో వచ్చే వ్యాదులపై హాస్టల్ సిభందికి మరియు విద్యార్థులకు తగిన అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ హాస్టల్స్ పాటశాలలో విద్యార్థులు ఆరోగ్య స్టితి గతులను పరిశీలించి అవసరమైన వారికీ చికిత్స నిస్తూ అవగాహనా కలిపించాలని అన్నారు. మందులు అందుబాటులో ఉంచాలని , జిల్లాలో ఉండే అన్ని స్కూల్స్ లో ఉండే విద్యార్థులకు శీతాకాలం దగ్గు జలుబు, జ్వరము వచ్చే అవకాశమున్నందున విద్యార్థులకు ఆరోగ్య టెస్ట్ లు చేయాలనీ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య వైద్యాదికారి వెంకట రవణ, డిప్యూటీ డి ఏం అండ్ ఎచ్ ఓ జీవ రాజు తదితరులు ఉన్నారు.

## స్పీకర్‌ను కలసిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

- తిరుమలలో టీజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలు పరిమళి తీసుకోవాలని స్పీకర్, మండల చైర్మన్
- సానుకూలంగా స్పందించిన బి.ఆర్ నాయుడు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( నవంబర్ 27):తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ లను అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్ లో టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ అసెంబ్లీకి విచ్చేసిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడికు లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు స్వాగతం పలికారు. మిగతా 2లో

## మొద్దు నిద్ర వీడి అక్రమ నిర్మాణాలను తొలగించండి...!

▶▶ విచ్చల విడిగా అక్రమ కట్టడాలు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు ▶▶ మామూళ్ల మత్తులో తేలుతున్న అధికారులకు ట్రాఫిక్ జాములు కనబడటం లేదా...? ▶▶ నవ్విపోదురు గాక నాకేమిటి బిడియం చందంగా.. టౌన్ ప్లానింగ్ అధికారులు. ▶▶ గుర్రం గూడ నుండి నాదర్ గుల్ రహదారిలో....వాహనదారులు ఇబ్బందులు

2 లో





# మొద్దు నిద్ర వీడి అక్రమ నిర్మాణాలను తొలగించండి...!



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 27):నవ్విపోదురు గాక నాకేమిటి బిడియం అనే చందంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరు కొట్ట వచ్చినట్టు కానవస్తుందినీ కాలనీవాసుల గుసగుసలు వినబడుతున్నాయి.అందుకు ప్రత్యక్ష నిదర్శనమే గుర్రం గూడ నుండి వచ్చే ప్రధాన నాదర్గుల్ రహదారిలో నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్న నేపథ్యంలో రహదారుల పైకి ఇల్లు నిర్మాణం చేయడం వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగర్ రోడ్డు నుండి గుర్రం గూడ మీదుగా నాదర్గుల్ వెళ్లే రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. దానికి తోడుగా ఈ రోడ్డు రహదారులు భవనాల శాఖ పరిధిలో ఉన్న కట్టడాలు 66 ఫీట్ల వెడల్పులో కాకుండా రోడ్డుకు ఆనుకొని ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా కట్టడాలు నిర్మించడంతో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఫస్ట్ ప్లాన్ 120 ఫీట్ల రోడ్డుగా ఉంది కావున అధికారులు మొద్దు నిద్ర విడి ఈ నిర్మాణాలను తొలగించాలని ప్రజలు విన్నవించుకుంటున్నారు. మామూళ్ల మత్తులో తేలుతున్న అధికారులకు ట్రాఫిక్ జాములు కనబడడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు...? ఇది ఇలా ఉండగా ఇష్టం వచ్చిన రీతిన ఖాళీగా జాగా కనిపిస్తే కబ్జాలు చేయడం నిత్యకృత్యమైందినీ పలువురు వాపోతున్నారు. గతంలో ఉన్న కమిషనర్ రఘుకు ఫిర్యాదు చేయగా వెంటనే తొలగించారు. ఇప్పుడున్న కమిషనర్ కు తెలుసా తెలియదా... తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తూ ప్రజా ప్రతినిధులు అండదండలతో అక్రమంగా రేకుల షెడ్డు నిర్మాణ చేసి కలర్ కూడా వేశారు. స్థానికులు కలిసి కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఇంతవరకు స్పందన లేకపోవడం ఏమిటని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ఉన్నత స్థాయి జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఇట్టి నిర్మాణాలను తక్షణమే తొలగించి వాహనదారుల కష్టాలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 27):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో వ్యాపారవేత్త సకారం నూతన గృహప్రవేశ వేడుకలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి,జల్ పల్లి మున్సిపాలిటీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణతో కలిసి పాల్గొని,పూజలు నిర్వహించారు. గృహప్రవేశానికి విచ్చేసిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని, జల్ పల్లి కాంగ్రెస్ నాయకులను ఇంటి యజమాని ఘన స్వాగతం పలికి, సత్కరించారు. అనంతరం దేవతామూర్తులకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, వెంకటేష్ శాంతమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో దేశంలోనే తెలంగాణ టాప్



***మొదటిపేజీ తరువాయి...*** షాద్‌నగర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్‌గా మహ్మద్ అలీఖాన్ బాబర్, డైరెక్టర్లుగా ఎన్నికైన వారితో అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. తెలంగాణలో పండించిన బియ్యానికి మలేసియా, ఫిలిప్పిన్స్ వంటి దేశాల్లో మంచి డిమాండ్ ఉందని, రైతులను రాజుగా చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి శాఖలోనూ అవినీతి కొనసాగిందని విమర్శించారు. రాజ్యాంగ వ్యవస్థలను అన్నింటినీ ఛిన్నాభిన్నం చేసి కుటుంబ పాలన సాగించారని విమర్శించారు. బీఆర్ఎస్ అరాచక పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం తెల్లకార్డు ఉన్న 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు. తెల్లకార్డు లేకపోవడం, ఆధార్‌కార్డులో తప్పులు, బ్యాంకులలో టెక్నికల్ సమస్యల కారణంగా మూడు నుండి నాలుగు లక్షల మందికి రైతు రుణమాఫీ కాలేదన్నారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు ఆయా రైతులను నేరుగా కలిసి పూర్తి వివరాలు సేకరించారని తెలిపారు. నవంబరు 30న మహబూబ్‌నగర్‌లో జరిగే రైతు విజయోత్సవ సభ నాడు ఆ రైతులందరికీ మూడు వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ అందించడం జరుగుతుందన్నారు. స్వార్థం లేని వీర్లపల్లి శంకర్ లాంటి వ్యక్తి షాద్‌నగర్‌కు ఎమ్మెల్యేగా ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. ఎమ్మెల్యే కోరిక మేరకు ఉమ్మడి కొందుర్గు మండలంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ మంజూరు చేస్తున్నట్లు, అంతేకాకుండా రైతులకు అవసరమయ్యే పనిముట్లు, యంత్రాంగం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగానే బడ్జెట్‌లో 47 వేల కోట్ల రూపాయలను వ్యవసాయశాఖకు కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణలో ఈ ఏడాది 64 లక్షల ఎకరాల వరిసాగు జరిగిందని, ఇందులో ఇప్పటికే 40 నుంచి 50 లక్షల ఎకరాల వరకు కోతలు పూర్తయ్యాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. కేవలం పౌరసరఫరాల శాఖలోనే 50 వేల కోట్ల అప్పును చేసిపెట్టిందన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న గొర్రెల పంపిణీ పథకంలో గొర్రె పిల్లలను మాయం చేశారని, ఇలా ఏ శాఖలో చూసినా చేతివాటం కనిపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించకపోవడం వాస్తవమేనని, గత పాలకుల కారణంగా ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నాయని, అయినా ఒక ప్రణాళికాబద్ధంగా ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల శాఖ చైర్మన్ నాగేశ్వర్ రావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, బి.కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు విశాల శ్రవణ్ రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న చెరువు, పెద్ద చెరువుపై ఆరా...





***మొదటిపేజీ తరువాయి...*** ఎఫ్‌టిఎల్ పూర్తిగా కట్టడాలు కట్టిన ఏ బిల్డర్‌ని వదిలేది లేదని, త్వరలో మున్సిపల్ ఇరిగేషన్ అధికారులు వీటిపై సర్వే చేసి స్పష్టత ఇవ్వాలని వెంటనే వాటిపై చర్యలు తీసుకొని ముందుకు సాగుతామని అన్నారు. అలాగే ఆనంద హోమ్స్ అంతటితో ఆగకుండా రోడ్ నెంబర్ 30లో రోడ్డును 3300 గజాలను ఆక్రమించి సెల్లార్ వేయగా హెచ్ఎమ్‌డిఎ అధికారులు కూడా నివేదిక ఇవ్వాలని ఆయన కొరారు. రెండు వారాల్లో మళ్లి వచ్చి పరిశీలిస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు ఎలా ఉంటాయో చూపిస్తామని అన్నారు. పరిమిషన్‌లు ఇచ్చిన ఇరిగేషన్ అధికారులపై చర్యలు ఉంటాయని ఎవ్వరిని వదిలే ప్రసక్తి లేదని ఆయన అన్నారు.

# స్పీకర్‌ను కలసిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

***మొదటిపేజీ తరువాయి...*** తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమల వెంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం వస్తున్నందున తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని స్పీకర్ ప్రసాద్ కుమార్, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లు కోరారు.సానుకూలంగా స్పందించిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు గారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, లేజిస్లేచర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## చౌదర్ పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 27 ) : మండల పరిధిలోని చౌదర్పల్లి లో 18 లక్షల నిధులతో సిసి రోడ్లు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు ఎమ్మెల్యే దృష్టికి గ్రామ సమస్యలను వినిపించారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి సమస్యలను పరిష్కరించి, మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ చౌదర్పల్లి గ్రామ శాఖ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, సమస్యలపై వెంటనే స్పందించి, పరిష్కరించడం, సమస్యలు పునరావృతం కాకుండా చూడడం, పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడడం, ప్రజలకు కావాల్సిన సదుపాయాలు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తమ గ్రామంలో నీటి సమస్య, రుణమాఫీ కానీ రైతులు, వితంతువుల పెన్షన్లు సమస్యను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురాగానే, సంబంధిత అధికారులను వెంటనే పిలిపించి సమస్య తీర్చాలన్న తీరు, మళ్లీ పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు చెప్పడం ప్రశంసనీయమన్నారు. గ్రామాల్లో చిన్న సమస్య కూడా ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఏ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు జరగవని, ప్రజలకు అండగా ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులే ఉంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌదర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌర శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి బుగ్గ గ్రాములు, కొమ్ము విష్ణు , గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు కొమ్ము సురేష్, గ్రామ శాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన ఖమ్మం జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద చిత్ర పటానికి నివాళులర్పించిన సీపీఐ నాయకులు



అబ్దుల్లాపూర్ మెట్,మేజర్ న్యూస్,( నవంబర్ 27) :ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ విద్యార్థి నాయకుడు కామ్రేడ్ పోటు ప్రసాద్ బుధవారం మార్నింగ్ వాక్ లో గుండె పోటుతో మరనించారు.సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి ,సీపీఐ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్, ప్రసాద్, మధు, పుల్లయ్య, నిరంజన్, సైదులు, యాదగిరి, వినోద్ నాయక్, శ్రావణి, పార్వతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసుకొని హోంగార్డు ఆత్మహత్యాయత్నం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 27): ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఓ హోంగార్డు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. చర్లపల్లి హోంగార్డు మహమ్మద్ గని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఎదులాబాద్ లోని సర్వేనెంబర్ 258, 268లలోగల తన 30 గుంటల భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు హద్దురాలు తొలగించగా ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పట్టించు కోకపోవ డంతో బుధవారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా, అక్కడ ఉన్న పోలీసులు అడ్డుకున్నారు.

## ఎండు గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

### 120 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం




గంజాయిని స్వాదీనం చేసుకున్న పోలీస్‌లు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ః వికారాబాద్ పట్టణం, రాజీవ్ నగర్ కాలనికి చెందిన ఎండి ఫయాజ్  మంగళవారం సాయంత్రం గంజాయి రవాణా చేస్తున్నాడనే విశ్వసనీయమైన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఫయాజ్ ని తనిఖీ చేయగా అతని దగ్గర స్కూటీలో దాచి ఉంచిన 120 గ్రాముల ఎండు గంజాయి లభించింది. ఫయాజ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిస్టిక్ టాస్క్ ఫోర్స్ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడులలో ఎస్సై ప్రేమ్ కుమార్ రెడ్డి, సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంతు, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన అధికారులు



దోమ, మేజర్ న్యూస్ (నదవంబర్ 27)ః దోమ మండలంలోని ప్రతి పాఠశాలలను తహసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేష్ బాబు, ఎంఈఓ వెంకట్ సందర్శించారు. బియ్యమును, మెనూ ప్రకారం చేయబడిన వంటలను పరిశీలించి విద్యార్థినీలతో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు శ్రీవిద్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అపోలో ఫార్మసీలో ఉద్యోగాలు

### జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27):అపోలో ఫార్మసీ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని  జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు.  జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు  నవంబర్ "29 శుక్రవారం" ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అపోలో ఫార్మసీ లో సుమారు 50 పోస్టులు ఉన్నాయని వీటికి అందరు అర్హులని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ, బి-ఫార్మా,డి-ఫార్మ్ ,ఎం -ఫార్మసీ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు  వికారాబాద్, మోమిన్ పేట్ లోని ప్రఖ్యాత ప్రైవేటు పరిశ్రమల యజమాన్యము తమ పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక చేసుకుంటారని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## రైల్వే ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలి

### ● ఎంపీ ఈటల అభ్యర్థన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బుధవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలుసుకుని పలు అభ్యర్థనలు చేశారు. మల్కాజి గిరి పార్లమెంటు నియోజక వర్గంలో పలు ఆర్వోబీ (రోడ్డు ఓవర్ బ్రిడ్జ్), ఆర్‌యూబీ (రోడ్డు అండర్ బ్రిడ్జ్) పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు.అదనంగా, హుజురాబాద్ నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను పూర్తిచేయాలని, అలాగే మేడ్చల్ రైల్వే స్టేషన్లో పలు రైళ్ల నిలుపుదల కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా కాలంలో నిలిపివేసిన విలేకరుల పాస్‌లను పునరుద్ధరిం చాలని కూడా అభ్యర్థించారు. ఈ అభ్యర్థనలపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారని ఈటల రాజేందర్ తెలిపారు.

## ఉప్పరపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా అన్నదానం




అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన కీర్తిశేషులు శాగంటి నరసింహ ధర్మపత్ని లక్ష్మి కుమారులు మంజుల -రవి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించి, అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా శాగంటి కుటుంబ సభ్యులను దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి

## నిరుపేదలకు వరం

### ● ఎమ్మెల్యే మల్లారెడ్డి



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేస్తున్న
మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు ఆశాకిరణమని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండల కేంద్రానికి చెందిన కె. శ్యామలకు వైద్య నిమిత్తం రూ.60,000 ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా సహాయం అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ బి. భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్నం భోజన పథకంను

## పకడ్బందీగా అమలు చెయ్యాలి

### ● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ః దోమ మండల పరిధిలోని ఉటుపల్లి  మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి మధ్యాహ్నం భోజన పథకంలో వండిన వంటను పరిశీలించారు. మంచిగా వున్నాయని, ఇదే విధంగా ఉండాలని సంబంధిత అధికారులకు తెలిపారు. విద్యార్థులతో భోజనం ఎలా ఉందని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా  పర్యవేక్షణ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను తప్పకుండా పాటిస్తూ పప్పు,కూరగాయలు, ఆకుకూరలను  వండాలన్నారు. ఈ సందర్భంగా భోజనానికి ఉపయోగించే బియ్యాన్ని పరిశీలింఛి విద్యార్థులకు  పెట్టె భోజనంలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా  చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో  ఆర్‌డిఓ వాసు చంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

### శ్రీనివాస్ రెడ్డిని సన్మానం చేసిన పలువురు



స్వామి వారి పల్లకి సేవలో శ్రీనివాస్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో బుధవారం నాడు జరిగిన అయ్యప్ప స్వామి వారి పల్లకి సేవలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్ బి ఓ ఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు తాండూరు లోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం వర్షికోసత్సవం సందర్భంగా టౌన్ ని పుర వీదుల గుండా నిర్వహించిన హరి హర సుతుడు అయ్యప్ప స్వామి ఊరేగింపు పల్లకి సేవలో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు పండుగకు వెళ్లనున్న 12 వందల మంది రైతులు

### ● జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ః మహబూబ్ నగర్  జిల్లా అమిస్తాపూర్ గ్రామములో జరిగే రైతు పండుగకు జిల్లాలో అన్ని మండలాల నుండి మొత్తము 1200 మంది రైతులు 24 బస్సులలో ఈ రైతు పండుగ కార్యక్రమానికి హాజరు అవుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ కింద మూడు విడతలలో ఇప్పటివరకు మొత్తము 90,618 మంది రైతులకు 751.74 కోట్ల రూపాయలు మాఫీ చేయ బడడము జరిగిందని మొత్తము 112 దొడ్డు రకం వరి ధాన్య సేకరణ కేంద్రాల మరియు 19 సన్న రకము వరి ధాన్య సేకరణ కేంద్రాలు లో ఇప్పటివరకు ఈ జిల్లాలో మెట్రిక్ టన్నుల ధాన్యము సేకరించబడింది. మొత్తము 112 దొడ్డు రకం వరి ధాన్య సేకరణ కేంద్రాలలో మరియు 19 సన్న రకం వరి ధాన్య సేకరణ కేంద్రాలు లో ఇప్పటివరకు ఈ జిల్లాలో 43189.60 మెట్రిక్ టన్నుల ధాన్యము సేకరించబడిందన్నారు.

# పదవులు తీసుకొని ఇంట్లో కూర్చుంటామంటే కాదు

## పారదర్శకమైన పాలన అందించాలి : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 27): కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, నూతనంగా ఎన్నికైన షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు ఏలోటు లేకుండా చూసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతున్న నాడు ఈ స్థలం నుండే కాంగ్రెస్ పార్టీ రైతు దీక్ష చేసి గర్జించిందని గుర్తుచేశారు. షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం ఏ ఒక్కరు తీసుకున్న నిర్ణయం కాదన్నారు. అందరి అభిప్రాయాల మేరకు సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి పార్టీ కోసం అహర్నిషలు శ్రమించిన వారికి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాలకులు పదవులు తీసుకొని ఇంట్లో కూర్చుంటామంటే కాదని, పారదర్శకమైన పాలన అందించాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో 24 వేల మంది రైతులకు 180 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు బీఆర్ఎస్ నాయకులు కాళ్లకు కట్టెలు పెట్టినట్లు అడ్డుతగులుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో విద్యను విధ్వంసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే డీఎస్సీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో 150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, కొందుర్గు మండలంలో అన్ని వసతులతో కూడిన పది ఎకరాల విస్తీర్ణంలో స్టేడియం, షాద్‌నగర్ మినీ స్టేడియానికి నిధులు ఇలా నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకుపోతున్నట్లు తెలిపారు. సమాజంలో గుడి కంటే బడి ఎంతో ముఖ్యమని, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి దాతల సాయంతో నాంది పలికామన్నారు. ఇప్పటికే ఆ క్రమంలో పనులు ప్రారంభమయ్యాయని, జనవరి 26 నాటికి స్లాబ్‌లు కూడా పూర్తవుతాయని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని మరోమారు తెలిపారు. రాజకీయ నాయకులు పదవులు వచ్చాక స్వలాభంతో ముందుకు పోయి అభివృద్ధిని విస్మరించడం తగదన్నారు. తమను నమ్మి ఓట్లు వేసిన ప్రజలను, గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలను పక్కనపెట్టి సొంత లాభం చూసుకుంటే వారి శాపనార్థాలే ఉంటాయన్నారు. ఉమ్మడి కొందుర్గు మండలంలో వ్యవసాయంపై ఆధారపడిన వారు 95 శాతానికి పైగా ఉంటారని, వారి కోసం కొందుర్గు మండలంలో అదనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

### కార్యకర్తలు అధైర్య పడొద్దు.. ప్రజలకు భరోసా ఇవ్వండి




కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృతనిశ్చయంతో ఉందని, బీఆర్ఎస్ పార్టీ ప్రజలను పక్కదోవ పట్టించే విధంగా కుటిల ప్రయత్నాలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జరుగుతున్న అభివృద్ధిని ప్రజల దృష్టికి తీసుకువెళ్లి ఆరు గ్యారెంటీల అమలుపై వారికి భరోసా ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన గౌరవం దక్కుతుందని, ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీకి అండగా నిలిచిన వ్యక్తులకు పదవులు దక్కుతాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని, ఆయన నాయకత్వాన రైతులకు మహర్దశ రానుందన్నారు. కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్, హరీష్ రావులు దుమ్మెత్తిపోయడం ప్రారంభించారని, వారు చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ పాలన సాగిస్తున్నామన్నారు. పదకొండు నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని మరిచి అనవసర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఖచ్చితంగా నెరవేరుతాయని, ఇంట్లో కూర్చుని కేటీఆర్ మాట్లాడడం తగదన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో పదకొండు నెలల కాలంలో 500 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఈ జన్మలో కనుమరుగు అయిపోయిందని, ప్రజలు ఆ పార్టీని కానీ నాయకులను కానీ విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో గిడ్డంగుల శాఖ చైర్మన్ నాగేశ్వర్ రావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బి.కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు విశాల శ్రవణ్ రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పూజకు కేటీఆర్, సబితారెడ్డిలకు ఆహ్వానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 27): అయ్యప్పస్వామి మహాపడి పూజకు విచ్చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిలను ఆహ్వానం అందించారు. కందుకూరు మండలం రాచులూరు గ్రామానికి చెందిన బేతు రాఘవేందర్‌రెడ్డి అయ్యప్ప మాలధారణ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 1 నిర్వహించే పదునెట్టంబడి మహాపూజకు రావాలని నందినగర్‌లో కేటీఆర్ నివాసంలో సబితారెడ్డిలకు బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తిక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డిలు ఆహ్వానం పత్రిక అందించారు. వారిని కలిసి వారిలో అయ్యప్ప మాలధారణ స్వాములు బేతు రామ్‌రెడ్డి, రవి, కిరణ్ రెడ్డి, విశృత్‌రెడ్డిలు ఉన్నారు.

## మాజీ ఐటీ శాఖ మంత్రిని కలిసిన బి ఆర్ఎస్ నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 27) :తెలంగాణ రాష్ట్ర పూర్వ ఐటీ శాఖ మంత్రి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును జూబ్లీహిల్స్ లోని ఆయన కార్యాలయంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో మర్యాదపూర్వకంగా ఆయనతో భేటీ అయినట్లు బి ఆర్ఎస్ నాయకులు తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి కూడ ఉన్నారు.

## సీఎం తమ్ముడి కూతురి వివాహ వేడుకలో పాల్గొన్న చిగురింత పారిజాత నరసింహారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 27):శంషాబాద్ జిఎంఆర్ అరేనాలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ్ముడు జగదీశ్వర్ రెడ్డి కూతురి వివాహనికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హర్షగూడలో హరిహర సుతుడు అయ్యప్ప పూజలో అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు27): ఆపదలను తీర్చే దైవం హరిహరసుతుడు అయ్యప్ప స్వామి అని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ తెలిపారు.బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ హర్షగూడలో రూప్ సింగ్ పదునెట్టాంబడి మహా పడిపూజ మహోత్సవం కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ...హరిహర సుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరుతాయని చేపట్టే ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్ పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్, కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్ గౌడ్, రాజామోని రాజు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్, శ్రీధర్ గౌడ్ బిజెపి బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూర్‌లో మంత్రి తుమ్మలకు ఘన స్వాగతం



కొత్తూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్ పర్సన్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హైద్రాబాద్ నుండి షాద్‌నగర్ వెళ్తున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు బుధవారం కొత్తూరులో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగల్ల హరినాధ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి వారు మంత్రి తుమ్మలను శాలువాలు, పూల మాలలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కొత్తూర్ మున్సిపాలిటి అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్ గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# సర్దార్ నగర్ గ్రామపంచాయతీకి ఢిల్లీ అధికారుల బృందం



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 26 ) :పల్లెప్రగతి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ఎంతో బాగున్నాయని ఢిల్లీ అధికారుల బృందం సభ్యులు తెలిపారు.మంగళవారం షాబాద్ మండల పరిధిలో సర్దార్ నగర్ గ్రామాన్ని ఢిల్లీ అధికారుల బృందం సందర్శించారు. ఆడ్వాన్స్ ప్రొఫెషనల్ ప్రోగ్రాం ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ స్టడీ ఇన్ రూరల్ ఏరియా కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ నుండి 12 మంది సినియర్ అధికారుల బృందం గ్రామాన్ని సందర్శింది. అనంతరం పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా చేపట్టిన పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, కంపోస్టయార్డు, తెలంగాణ క్రీడ ప్రాంగణం, హరితహారం నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్ తదితర వాటిని పరిశీలించారు. గ్రామ పంచాయతీ అవరణలో మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న వారితో మాట్లాడి ఎస్హోజీ గ్రూపుల వినియోగాన్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరిగే కార్యక్రమాలపై వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ... ఈ గ్రామంలో పల్లెప్రగతి ద్వారా చేపట్టిన పనులు ఎంతో బాగున్నాయని కితాబిచ్చారు. క్రీడప్రాంగణం, వైకుంఠదామం. కంపాస్రియారు, పల్లెప్రకృతివనం బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జాన్వెస్ట్, జడ్పీ సీఈఓ సిహెచ్ కృష్ణారెడ్డి, డీపీఓ సురేశీమోహన్, ఎంపీడీఓ అపర్ణ, డీఎల్పీఓ సతీశ్, ఎంపీఓ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మునగపాటి నర్సింహులు, పంచాయతీ కార్యదర్శి కవిత, టెక్నికల్ అసిస్టెంట్ అనిత, సిబ్బంది,గ్రామస్తులు తదితరులున్నారు.

# సన్న ఒడ్లకు సంచులు లేవు

- సన్నరకాలపై ఇంత చిన్నచూపా
- ప్రభుత్వ హామీలన్ని నీటి మూటలేనా...
- సన్నవరి రైతులకు పొంతన లేని సమాధానం చెపుతున్న రైస్ మిల్లర్లు



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వొస్తే సన్న వరి రకానికి ప్రభుత్వ గిట్టుబాటు ధరతో పాటు. బోనస్‌గా క్వింటాలుకు 500 రూపాయలు ఇస్తామని, హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగ కొనుగోలు చేయాల్సిన మిల్లర్లు మాత్రం తమకు ఇష్టం వొచ్చినట్టు వ్య వహరిస్తున్నారు.

సన్న రకాలు పండించిన రైతులకు ఖాళీ సంచులు కూడా ఇవ్వకుండా.. దొడ్డు రకాలను మాత్రమే కొంటున్నారు.. ఇలా మిల్లర్ల నిర్లక్ష్యం వల్ల రైతులు చాలా ఇబ్బందులకుగురివుతున్నారుచేసేదేమిలేక ప్రైవేట్ మార్కెట్‌లో తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. ఇదే ఆదునుగా ప్రైవేట్ వ్యాపారులు అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ఇస్తారు అని నమ్మి సన్న రకాలను పండించిన రైతులు మాత్రం నిండా మునిగినట్టే... ఈ తప్పె వరిది, ప్రభుత్వానిదిదా లేక మిల్లర్లు తమ స్వలాభం కోసం ఇలా రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారా. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిల్లర్లకు స్పష్టమైన అదేషాలు జారీ చేసి రైతులకు తగిన న్యాయం చేయాలని పలువురు కోరుకుంటూ టున్నారు.

# బాల్యవివాహలపై అవగాహన



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27): బాల వివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రటరీ న్యాయమూర్తి డి బి షీతల్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బాల్య వివాహ నిర్మూలనకు చేయవలసిన విధివిధానాలను గురించి, బాల్య వివాహాలు జరిపించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉండాలన్నారు. బాల్య వివాహాలు జరుగుతుంటే మనకు ఏమాత్రము పట్టనట్లు ప్రేక్షక పాత్ర వహించకుండా మన వంతు ప్రయత్నం చేయాలన్నారు. పోలీసులకి పిర్యాదు చెయ్యడం లాంటివి లేదా వివాహము చేసేందుకు ప్రయత్నిస్తున్నవారికి సరైన అవగాహన కల్పించాలి బాల్యవివాహాలు జరిపించిన తర్వాత ఆ దంపతులకు కలిగే అనార్థాలు వాటివల్ల కలిగే నష్టాల గురించి తెలియని వారికి వివరించాలని తెలిపారు. బాల్యవివాహాలు మన పరిధిలోనే కాకుండా ఇతర ప్రదేశాలలోకి వెళ్లి వివాహాలు జరిపించిన అక్కడ కూడా వెళ్ళి బాల్యవివాహాలను ఆపి వారి తల్లిదండ్రులకు మరియు బంధుమిత్రులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సమాచారము ఇచ్చి వారికి సహకరించాలి అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనలో అందరు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బాల్యవివాహాల నిర్మూలనకు పాటుపడతామని విద్యార్థుల చేత మరియు అధ్యాపకుల చేత అక్కడికి విచ్చేసిన ప్రజల చేత పీతిజ్ఞ చేయించారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

- బడులకు బలహీనలకు పూర్తి భరోసా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- నవాబ్ పేటలో బాధితులకు సీఎం సహాయక నిధి చెక్కుల పంపిణీ
- రోగుల్లో భరోసా నింపుతున్న సీఎం సహాయనిధి
- చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీం భరత్



చెక్కులను అందజేస్తున్న భీంభరత్

నవాబ్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 27): సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని, వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్ అన్నారు. బుధవారం నవాబ్ పేట్ మండలంలోని చించల్ పేట్, నవాబ్ పేట్, మధారం, మాదిరెడ్డిపల్లి గ్రామాలకు సంబందించిన భాస్కర్ రెడ్డి 42.500 నవాబ్ పేట్, శంకరయ్య నవాబ్ పేట్ 60 వేలు ,బి. వసంతం మాదారం 60వేలు, జీ.చంద్రయ్య మాదారం రూ.41,500, కాలే రాం చంద్రయ్య చించల్ పేట్ రూ.48,500, పెంటయ్య చించల్ పేట్ 60వేలు, మాణిక్య రెడ్డి మాదిరెడ్డి పల్లి రూ.28వేలు సీఎం సహాయక నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యంకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవాబ్ పెట్ మండల అధ్యక్షులు, మేడిపల్లి వెంకటయ్య, మధుసూదన్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి ప్రెసిడెంట్‌లు, చైర్మన్లు, మాజీ సర్పంచ్ లు సామ వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మహమ్మద్ ఇక్బాల్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బండయ్య గౌడ్, యాదగిరి, మంజుల, ఆనంద్, షాంరావ్, రాములు, అశోక్ ముద్రాజ్, శేఖర్, కార్యకర్తలు అభిమానులు తదితరు లు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞానానికి వేదికలు

## : కీసర సీఐ వెంకటయ్య



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్,27):పుస్తకాలతో స్నేహం చేసుకోవడం ద్వారా జ్ఞానాన్ని విస్తరించుకోవచ్చని కీసర సిఐ. వెంకటయ్య అన్నారు.గ్రంథాలయ వారోత్సవాలు 2024-25 సందర్భంగా బుధవారం కీసర మండల కేంద్రంలోని ఓల్డ్ కలెక్టరేట్ భవనంలో, సనత్‌నగర్ మరియు బాలానగర్ మహాత్మ జ్యోతిబా - పూలే గురుకుల భవన ప్రాంగణంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కీసర సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎ. వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హైదరాబాద్ రీజనల్ కో-ఆర్డినేటర్ ఆదిత్య వర్మ , కీసర పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ డి. వెంకటేష్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. వారు విద్యార్థులకు పఠనాసక్తి పెంపు కోసం విలువైన సందేశాలు అందించారు. పుస్తకాలతో స్నేహం చేసుకోవడం ద్వారా జ్ఞానాన్ని విస్తరించుకోవచ్చని, పఠనానికి ప్రాధాన్యం ఇచ్చే అలవాటు అభివృద్ధి చేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని వారు వివరించారు. ఈ ప్రదర్శన విద్యార్థుల పఠనాసక్తి పెంపొందించడంలో ప్రధాన పాత్ర పోషించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి. మహాలక్ష్మి, లైబ్రేరియన్స్ జి. నాగలక్ష్మి, సి. స్వేత, ఉపాధ్యాయుల బృందం, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# భక్తి మార్గంతో మానసిక ప్రశాంతత

## - చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



రుక్మిణి పాండురంగ స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుక వెల్తున్న చైర్మన్ దంపతులు.



రుక్మిణి పాండురంగా స్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 27) : భక్తి మార్గం, ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెములలోని రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణ మహోత్సవంలో బుధవారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శైలజ దంపతులు పాల్గొని స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. చైర్మన్ మాట్లాడుతూ దైవ చింతన కలిగిన ప్రతి ఒక్కరూ అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయం దేవునికి కేటాయించాలని చెప్పారు. ప్రతి మానవుడు తన నిత్య జీవితంలో భాగంగా భగవంతున్ని ఆరాదించడం ద్వార మానసిక ప్రశాంతత కలిగి ఉండటంతో పాటు అనుకున్న కార్యలను నేరవేర్చు కోగలుగుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, నాయకులు గంప విశ్వనాథం, చిలుగురి సత్యనారాయణ, తరిణే మహేంద్ర చారీ, విశ్వేంద్ర చారీ, నరేష్, శ్రీకాంత్, అమర్, సతీష్, వాసుదేవ శర్మ, భక్తులు పాల్గొన్నారు.



రుక్మిణి పాండురంగా స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు.

## కస్తూర్బా గాంధీ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో శైలజరెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు27): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మహేశ్వరం ఎంపీడీవో శైలజరెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని అకస్మీక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శైలజరెడ్డి హాస్టల్లో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్న పరిశీలించారు, హాస్టల్లో వంటగది, కూరగాయలను, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు.మెన్ ప్రకారం సక్రమంగా ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థుల హాజరును ప్రశ్నించారు, 73 మంది విద్యార్థులు గైరాహ ఎందుకు అయినారని ప్రిన్సిపల్ ని నిలదీయడం జరిగింది, అందుకు సంబంధించిన వివరాలను చెప్పాలని అన్నారు, స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో ఏపీఎం సత్యనారాయణ, ప్రిన్సిపాల్, టీచర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్‌కు సన్మానం

### - ముద్దేంగూడ మాజీ ఎంపీటీసి కుమ్మరి చెన్నయ్య



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 27 ) : షాబాద్ మండలం కేంద్రంలోని ముద్దెమ్ గూడ మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య బుధవారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాభి వందనాలు తెలిపి శాలువతో సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య మాట్లాడుతూ... షాద్ నగర్ ప్రాంతంలో గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వచ్చాక శర వేగంగా పనులు జరుగుతున్నాయి. అందులో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించడం ఒక గొప్ప వరంగా చెప్పుకోవచ్చు. పేద విద్యార్థులకై విద్యను అందించడానికి తోడ్పడుతున్న ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేశారు. ఈ గొప్ప కార్యక్రమానికి విరాళాలు అందించేవారు ఉంటే ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల సంచారంపై ప్రజలంతా అప్రమత్తంగా వుండాలి : కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు




కొత్తూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): అనుమానస్పద అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని కొత్తూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు కోరారు. పగటిపూట వీధుల్లో లేడీస్ సూట్లు, వెచ్చటి దుప్పట్లు, బెడ్‌షీట్లు ఇతర వస్తువులు అమ్ముతున్నట్లు నటిస్తూ దొంగతనాలకు పాల్పడే ముఠా సంచరిస్తున్నట్లు సమాచారం ఉన్నందున పోలీసుశాఖ అలాంటివారిపై ప్రత్యేక నిఘాతో పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామాలు, వీధుల్లో బట్టలు, దుప్పట్లు, ఇతర వస్తువులు విక్రయిస్తూ తాళాలు వేసి వుంచిన ఇండ్లను, బంగారు ఆభరణాలు కలిగివున్న ఒంటరి మహిళలను గమనించడానికి పగటిపూట విక్రయం పేరుతో రెక్కి నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. సదరు ముఠా బీదర్, గుల్బర్గాలలో గ్యాంగ్‌స్టర్లని సి.ఐ పేర్కొన్నారు. ప్రజలంతా అపరిచిత వ్యక్తులు, అనుమానస్పదకరంగా సంచరించే వారిపట్ల అప్రమత్తంగా వుంటూ దొంగతనాల నివారణకు పోలీసుశాఖకు సహకరించాలని సి.ఐ నర్సింహ్మారావు కోరారు.

## సీపీఐ కార్యదర్శి పోటు ప్రసాద్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

### సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 27) : సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గుండెపోటుతో హఠాన్మరణం పొందడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ... విద్యార్థి ఉద్యమం నుండే చురుకైన పాత్ర పోషిస్తూ అంచలంచలుగా ఎదుగుతూ ఈనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా బలమైన ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా ప్రజలకు కార్మికులకు నిరంతరం సేవ చేస్తున్న ఒక గొప్ప విప్లవకారుడిని కోల్పోవడం బాధాకరమని ఆయన అన్నారు. పుట్టుక మరణం సహజమైనవి కానీ బ్రతికినన్ని రోజులు ప్రజల కోసం పనిచేయడం ప్రజల కోసం ఆలోచన చేయడం అనేది ఒక విప్లవకారుడికే సాధ్యం అవుతుందని ఆయన గుర్తు చేశారు. ఎందరో కమ్యూనిస్టు నాయకులు ప్రజల కోసం ప్రాణాలర్పించిన వారి స్ఫూర్తితో కమ్యూనిస్టులు ఈనాటికీ కూడా ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేస్తున్నరని ఆయన గుర్తు చేశారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, యాదయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు, టి రామకృష్ణ, ఆర్ యాదగిరి, బి జంగయ్య, జిల్లా సమితి సభ్యులు, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, దత్తు నాయక్, కే చందు యాదవ్, టి నర్సింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్యపు ప్రభు, ఆఫీస్ కార్యదర్శి సత్యనారాయణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న పేదలందరికి ఐక్యతా ఫౌండేషన్ అండగా వుంటుంది

▶▶ ఆమనగల్లులో విజయవంతంగా ముగిసిన ఐక్యతా ఫౌండేషన్ కంటివైద్య శిబిరం ▶▶ **9**రోజుల పాటు సాగిన శిబిరంలో **4**వేల మందికి కంటిపరీక్షలు, **2800** మందికి ఉచితంగా అద్దాల పంపిణీ, **150**మందికి కంటి శుక్లాల తొలగింపు ఆపరేషన్లు పూర్తి ▶▶ వేల మందికి దృష్టిభాగ్యం కల్పించే అవకాశం దక్కడం ఆనందంగా వుంది : ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి








ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): ఆపదలో ఉన్న పేదలందరికి ఐక్యతా ఫౌండేషన్ అండగా ఉంటుందని, కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలతో తమ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కంటిచూపు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేదల మేలుకు ఈనెల 19 నుండి 9 రోజుల పాటు దక్షిణాదిలో పేరుగాంచిన శంకరా నేత్రాలయ కంటివైద్యులచే మెగా కంటివైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, తాండాల నుండి సుమారు 5వేల మంది హాజరుకాగా వారిలో 4వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించిన 2800 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతేగాకుండ 162మందిలో 150 మందికి కంటి శుక్లాల తొలగింపుకు సంబంధించిన ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసినట్లు తెలిపారు. మిగతా 12 మంది వివిధ కారణాలతో ఆపరేషన్‌కి హాజరుకాలేదని సుంకిరెడ్డి వివరించారు. నియోజకవర్గ నిరుపేదల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో దృష్టి భాగ్యం కల్పించే అవకాశం తమకు దక్కడం ఆనందంగా వుందని ఆయన పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంగా ఏర్పాటుచేసిన ఐక్యతా ఫౌండేషన్ ద్వానా నిరంతరం ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నియోజకవర్గ యువత వృత్తి నైపుణ్యత శిక్షణ, ఉద్యోగాలు, ఉపాధిరంగాలకు అవసరమైన శిక్షణ ఇప్పించడం జరుగుతుందని వివరించారు. అనంతరం శిబిరంలో కంటి ఆపరేషన్లు పూర్తిచేయించుకున్న వృద్ధులు మాట్లాడుతూ తమకు కంటిచూపును ప్రసాదించిన సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డిని ఎన్నటికీ మరువలేమన్నారు.తమకు అండగా నిలిచి వృద్ధులు, వికలాంగులు తేడాలేకుండ కంటి ఆపరేషన్లు పూర్తి చేసినందుకు ఆయనకు వారందరు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యబృందం డాక్టర్ శంకర్, డాక్టర్ అస్థా, రాజు వైద్య సిబ్బంది ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు కసిరెడ్డి (పోలెపల్లి) శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్ గౌడ్, చంద్రశేఖర్, రమేష్‌నాయక్, మల్లేష్ నాయక్, అభినవ్‌రెడ్డి, యూసఫ్‌బాబా, మల్లయ్య, శ్రీరాములు, కొండల్ యాదవ్, కొండల్ రెడ్డి, రమేష్‌గౌడ్, రఘు, లింగం, మల్లేష్, శేఖర్, శ్రీపతి, శ్రీను, మహేష్, కళ్యాణ్, భాస్కర్ వివిధ ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిపి ఆద్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలు







తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏబివీపి మండల శాఖ ఆద్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏబివిపి మండల శాఖ ఆద్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. జ్ఞానం, శీలం, ఏకత, అను లక్ష్యణాలతో ఏబివిపి విద్యారంగ సమస్యలపై ఏనలేని ఉద్యమాలు చేస్తు అందులో బాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధ్యార్థిని, విధ్యార్థులకు మండల స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించడం జరిగింది. క్రీడాలలో 12 పాఠశాల నుండి విధ్యార్థులు క్రీడలలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీరామ్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, ఆమన్‌గల్లు లయన్స్ క్లబ్ ఉపాధ్యాక్షులు, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము హజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, ఆమన్‌గల్లు లయన్స్ క్లబ్ ఉపాధ్యాక్షులు, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము మాట్లాడుతూ ఏబీవీపీ విద్యా రంగ సమస్యల పైన పోరాడమే కాకుండా సమాజం కోసం అనేక ఉద్యమాలు చేస్తుందని, అందులో భాగంగానే విద్యార్థుల్లో మంచి క్రీడాకారులను వెలికి తీయాలని ఉద్దేశంతో వివేకానంద జయంతి సందర్భంగా మండల స్థాయి క్రీడలు నిర్వహించడం హర్ష నీయమని, క్రీడాకారులు స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని, క్రీడల వలన విధ్యార్థులలో మంచి స్నేహ భావం పెంపొందుతుందని ఆయన అన్నారు. క్రీడలలో ప్రావీణ్యం కనబర్చిన విధ్యార్థులకు గురువారం బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి యంగి రాజు, బిజేవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకంటి పాండు, బిజేపి మండల అధ్యక్షుడు రవి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్, జిల్లా కన్వీనర్ కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత, నాయకులు మహేష్, శ్రీకాంత్, శివ, విజయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# సమగ్ర సర్వేలో నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలి

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ
- విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఎన్యుమరేటర్ల సస్పెండ్



ఆపరేటర్లతో మాట్లాడుతున్న కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/మేడ్చల్, మేజర్ న్యూస్ ( నవంబర్ 27): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో నిర్లక్ష్యానికి తావు లేకుండా పకడ్బందీగా పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అధికారులను ఆదేశించారు. బుధవారం మేడ్చల్ మున్సిపాలిటీలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్, అనేక లోపాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకున్నారు.

**విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఎన్యుమరేటర్లు సస్పెండ్:**

సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తున్నప్పుడు ఎన్యుమరేటర్లు అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, ఇది అనైతికమని అభిప్రాయపడ్డారు. వెంటనే స్పందించి, విధుల్లో లేని ఇద్దరు ఎన్యుమరేటర్లను సస్పెండ్ చేయాలని మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డిని ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక సర్వేలో ఎటువంటి పొరపాట్లు జరగరాదు, అని కలెక్టర్ హెచ్చరించారు.



**ఆపరేటర్లు, ఎన్యుమరేటర్ల సమన్వయం అవసరం:**

ఆపరేటర్లు డేటా అప్లోడ్ చేయడమే వారి బాధ్యతగా పరిగణించాల్సి ఉందని, తగిన సమన్వయం లేకపోతే ఎటువంటి తప్పిదాలకు ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు ప్రక్కన ఉన్నప్పుడే డేటా అప్లోడ్ చేయాలి, అని ఆయన ఆదేశించారు.సర్వే అనేది ప్రభుత్వ ప్రతిష్టకు ప్రతిబింబం. దీనిని నిర్లక్ష్యంగా నిర్వహించడం సహించబడదు. విధుల్లో నిర్లక్ష్యం వహించినవారిపై కఠిన చర్యలు తప్పవు, అని గౌతం స్పష్టం చేశారు.

**సమయ నియంత్రణపై ప్రత్యేక దృష్టి:**

సర్వే సమయాన్ని వృథా కాకుండా, ఎన్యుమరేటర్లు, ఆపరేటర్లు ఒకేసారి భోజనం చేయాలని కలెక్టర్ సూచించారు. సూపర్వైజర్లు సర్వే పనితీరును నిశితంగా పర్యవేక్షించాలని మరియు నిర్దేశిత సమయంలో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి అంశాన్ని పకడ్బందీగా నిర్వహించాలి, అని కలెక్టర్ స్పష్టం చేశారు.సమగ్ర సర్వే విజయవంతం కావడం కోసం ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించాలని, సేకరించిన సమాచారం ప్రభుత్వ ప్రణాళికల పునాదిగా ఉపయోగపడుతుందని, అందువల్ల ఏ చిన్న పొరపాటు కూడా జరుగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో మేడ్చల్ తహసీల్దారు శైలజ, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఎంపీడీవో సంపూర్ణతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాలలపై జరుగుతున్న అసత్య ప్రచారం, ఆశాస్త్రీయమైనది

- పిల్లి సుధాకర్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 27): స్వార్థపూరిత ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాల-మాదిగల మధ్య వైషమ్యాలు సృష్టించడాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. మాలలపై జరుగుతున్న అసత్య ప్రచారం, అశాయ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల మహాపాదయాత్ర బుధవారం శామీర్‌పేట మండలానికి చేరుకుంది.పాదయాత్ర సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించిన అనంతరం, మాలలు ఎవరి హక్కులు లాక్కోవడం లేదని, రాజ్యాంగబద్ధమైన హక్కులను మాత్రమే వినియోగిస్తున్నారని పిల్లి సుధాకర్ స్పష్టం చేశారు. మాలమాదిగల మధ్య అనైక్యత సృష్టించేందుకు పాలకులు చేస్తున్న కుట్రలపై ఆయన తీవ్రంగా విమర్శలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు. వర్గీకరణ అంశం పక్కన పెట్టి, మాలమాదిగల ఉమ్మడి సమస్యలపై పోరాటం చేయాలని పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు.

# అక్రమ ఆప్టికల్ షాపులపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా అధ్యక్షుడు కోయ అజిత్ కుమార్



డిఎం ఎచ్ఓను కలిసిన అసోసియేషన్ సభ్యులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27): అనుమతి లేకుండా జిల్లాలో నిర్వహిస్తున్న ఆప్టికల్ షాపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆప్టోమెట్రిస్ట్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కోయ అజిత్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆప్టోమెట్రిస్ట్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కోయ అజిత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతినిధులు బుధవారం మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథస్వామిని కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనుమతి లేకుండా జిల్లాలో నిర్వహిస్తున్న ఆప్టికల్ షాపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. వినతిపై డాక్టర్: రఘునాథ స్వామి సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోయ అజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి. పరేష్, కోశాధికారి ఎన్. నరేష్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు బి. అనిత, కె. శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు: జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలన
- ఎంపీడీవో కార్యాలయంలో కుల గణన సర్వే డాటా ఎంట్రీ పరిశీలన



కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

బొంరాస్‌పేట్, నవంబరు 27 (మేజర్‌న్యూస్): ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట, బొంరాస్‌పేట్‌లో సన్నరకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు, బురాన్‌పూర్‌లో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం, మెట్లకుంట రైతు వేదికలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దు అన్నారు. ధాన్యం తీసుకొచ్చిన రైతులతో మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్నీ వసతులు కల్పించాలన్నారు. అన్నీ శాఖల అధికారుల సమన్వయంతో పని చేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేసి లారీల్లో లోడ్ చేసి రైసు మిల్లులు, గోదాంలకు తరలించాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు తర్వాత డాటా ఎంట్రీ పూర్తి చేసి రైతుల ఖాతాల్లోకి బోనస్‌తో పాటు డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. అనంతరం బొంరాస్‌పేట్ ఎంపీడీవో కార్యాలయంలో కుల గణన సర్వే డాటా ఎంట్రీని పరిశీలించారు. సర్వేలో సేకరించిన వివరాల నమోదులో తప్పులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డాటా ఎంట్రీ సమయంలో సంబంధిత ఎన్యూమరేటర్‌లు దగ్గర ఉండి నమోదు చేయించాలన్నారు. అదే విధంగా తుంకిమెట్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం, బియ్యం, వంట సామాగ్రి, స్టోర్ రూంను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం




కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

మెనూ ప్రకారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన కూరగాయలు, పప్పు, ఆకు కూరలను ఉపయోగించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్, అధికారులు మధ్యాహ్న భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయి అధికారి మోహన్‌బాబు, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో వెంకన్నగౌడ్, ఎంపీవో, వ్యవసాయ అధికారులు, కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు



బియ్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

# రైతు పండుగను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27): ప్రజా - పాలన విజయోత్సవాల సందర్భంగా, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 28 నుండి 30 వరకు రైతు పండుగను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పండుగలో మేడ్చల్ జిల్లాలోని 200 మంది రైతులు నవంబర్ 29న ప్రత్యేక బస్సుల ద్వారా మహబూబ్‌నగర్‌కు వెళ్లనున్నారు.ఈ పండుగలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వంటి వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి వివిధ కంపెనీలు స్టాళ్లను ఏర్పాటు చేయనున్నాయి. రైతులు ఈ ప్రదర్శనలో పాల్గొని ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అదనంగా, శాస్త్రవేత్తల చర్చాగోష్టులు, వర్క్‌షాప్‌లు కూడా జరగనున్నాయి.మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ మాట్లాడుతూ, ఈ రైతు పండుగ ద్వారా రైతులు తమ వ్యవసాయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి ఎక్కువ దిగుబడులు సాధించాలి. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఆమె సూచించారు.

# బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

● రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలి

● వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్




ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 27): వరి కొనుగోలు పూర్తి అయిన తక్షణమే డేటా ఎంట్రీ పూర్తి చేసి రైతుల ఖాతాలకి బోనస్ తో కలిపి డబ్బులు జమ అయ్యేలా చూడాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,మండల పరిధిలోని సాల్విడ్ గ్రామంలోని మహిళా సమాఖ్య ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వాసు చంద్ర, ఎపిఎం శోభా,సెంటర్ నిర్వాహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

# దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఈనెల 29న శంషాబాద్‌లో దీక్ష దివాస్**

**: బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ**



కొత్తూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 29న బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన దీక్షల స్ఫూర్తితో ఈనెల 29న శంషాబాద్‌లో తెలంగాణవాదులు, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కొత్తూర్ మండల బిఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణవాదులు, కవులు, కళాకారులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మె సత్యనారాయణ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ దీక్షా దివాస్ కార్యక్రమానికి పలువురు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై తన ప్రాణాలను ఫణంగా పెట్టి కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన పోరాటాల స్ఫూర్తితో చేపట్టే ఈ కార్యక్రమానికి మండలంలోని బిఆర్ఎస్ మండల కమిటీ నాయకులు, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మె సత్యనారాయణ కోరారు.

# డైల్ 100 కాల్స్‌పైన నిర్లక్ష్యం చేస్తే కఠినమైనా చర్యలు

**జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27):
డయల్ 100 కాల్స్ విషయంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... పోలీస్ అధికారులు పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలని,కేసులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి కంప్లైంట్‌తో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కోవాలని ఆయన సూచించారు. ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. సీసీటీవీల పైన ప్రజలలో అవగాహనా పెంచి, సీసీటీవీల ఏర్పాటుకు తోడ్పడాలని తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీల పైన ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. డైల్ 100 ద్వారా వచ్చే పిర్యాదుల పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకూడదన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్టికల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలాని, పోలీస్ వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్‌లు చేసి మంచి కండిషన్‌లో పెట్టుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీం దర్ రెడ్డి, పరిగి, వికారాబాద్, తాండూర్ డీఎస్పీలు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేశం, సిఐలు భీమ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘురాం, నవీన్ కుమార్, సంతోష్ కుమార్, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ ఎస్ఐలు,తదితరులు పాల్గొన్నారు.



# ఈవిఎంలు ట్యాంపరింగ్ చేయబడవు : వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27): ఎన్నికలలో వినియో గించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవిఎ) ట్యాంపరింగ్ చేయబడవని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాల యంలోని కలెక్టర్ ఛాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ... భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఈవిఎం ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవిఎంల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు. ఈవిఎంలను ప్రజలను నమ్మాల్సిన అవసరం ఉందన్నారు. ఈవిఎంలకు ఎటువంటి సిగ్నల్ వ్యవస్థ ఉండదని, హ్యాకింగ్ కావన్నారు. జిల్లాలో విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ ను మెరుగుపరచడానికి అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పాల్గొన్నారు.

# అధునాతన ట్రైనింగ్ సెంటర్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

● మేడ్చెల్ జిల్లా కలెక్టర్ గౌతం




అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్ 27):
రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐ కాలేజీలను ఆధునిక సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా (స్కిల్లింగ్ సెంటర్లు) అభివృద్ధి చేసే ప్రయత్నంలో భాగంగా, మేడ్చెల్ ఐటీఐ కాలేజీలో నిర్మాణంలో ఉన్న అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ పనులను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా, నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫ్లోరింగ్, సీడింగ్, ఎలక్ట్రిక్ వర్క్స్, విండోస్, పార్టిషన్ వంటి పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో తెలుసుకుంటూ, నిర్ణీత గడువులోగా పనులు ముగిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేంద్రంలో 6 ట్రెడింగ్ విభాగాలకు అనుగుణంగా గదులను నిర్మించి మిషినరీ ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎలివేషన్ మరియు స్లాబ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ ఇంజనీర్ శ్యాంసుందర్,ఉపాధి కల్పన అధికారిణి రాధిక, తహసీల్దారు శైలజ, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఎంపీడీఓ సంపూర్ణతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 27) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని పద్మావతి గార్డెన్ నుండి నర్కుడ హనుమాన్ దేవాలయం వరకు 18 కోట్ల రూపాయలతో రోడ్లు భవనాల శాఖ నుంచి మంజూరైన నిధులతో 100 ఫీట్ల రోడ్డు పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం మంచి పరిణామం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో అగ్ని ప్రమాదం..



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 27): మణికొండ మున్సిపల్‌లోని అపార్ట్‌మెంట్‌లోని ఓ ప్లాట్ పూర్తిగా ఆగ్నికి ఆహుతి అయింది. వివరాల్లోకి వెళితే మనికొండ మున్సిపల్‌లోని ఈ ఐ పిఎల్ అపార్ట్‌మెంట్ 9వ అంతస్తులో చెలరేగిన మంటలు చెల రేగడంతో అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు పిర్యాదు చేయాగా అగ్నిమాపక సిబ్బందితో వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే నూతనంగా గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులు దేవుడి వద్ద దీపం పెట్టగా అది పక్కనే ఉన్న బట్టలకు అంటుకొని చిలికి చలికి పెద్దగా మారి ఇంటినిండా వ్యాపించాలని అన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ భూముల కబ్జాలకు ముగింపు దొరకుతుందా?



ఆలయ భూముల్లో నిర్మాణాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ షామిర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 26): మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపల్‌లోని దేవరయాంజల్ గ్రామంలో, శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి చెందిన 1,531 ఎకరాల భూమి నిజాం హయాంలో భక్తులచే దానం చేయబడింది. 1924-25 రెవెన్యూ రికార్డుల్లో ఈ భూములు ఆలయానికి చెందినవిగా నమోదు చేశారు.

**సర్వే నంబర్ల వివరాలు:**

ఈ భూములు ప్రధానంగా సర్వే నంబర్లు 36, 37, 38, 39, 40, 45, 50, 51, 52 మరియు 55 కింద ఉన్నాయి. అయితే, ఈ భూములపై అక్రమ కబ్జాలు జరిగి, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలు, రిసార్టులు, ఫంక్షన్ హాళ్లు ఏర్పడినట్లు తేలింది.

**త్రిసభ్య కమిటీ నివేదిక:**

2021లో బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారి రఘునందన్ రావు నేతృత్వంలోని కమిటీ 2022 నవంబర్‌లో నివేదిక అందించింది. ఈ నివేదిక ప్రకారం 1,350 ఎకరాలు దేవాదాయ శాఖకు చెందినవేనని స్పష్టం చేశారు. కానీ భూమి హక్కులు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం పేరునుండి వ్యక్తిగత వ్యక్తుల పేర్లకు మార్చబడినట్లు వెల్లడైంది.

**కబ్జాల వివరాలు:**

దేవాలయ భూములపై నిర్మించిన రిసార్టులు, పరిశ్రమలు, నివాస గృహాలు, గోదాంలు, ఫంక్షన్ హాళ్ల వల్ల ప్రతి నెల రూ. 5 కోట్లకు పైగా ఆదాయాన్ని లీజు లేదా అద్దె రూపంలో కొందరు పొందుతున్నారు. 130 ఎకరాలు హకీంపేట ఎయిర్ బేస్ ఆధీనంలో ఉన్నాయి. మరికొన్ని భూములు వ్యవసాయ ప్రాంతాలుగా ఖాళీగా ఉన్నప్పటికీ, ఆలయ భూములపై తగిన రక్షణ చర్యలు తీసుకోలేకపోతున్నారు.

**ప్రజల డిమాండ్లు:**

స్థానికులు మరియు భక్తులు ప్రభుత్వం తక్షణమే ఈ భూములను కబ్జా నుంచి విముక్తి చేసి, ఆలయానికి తిరిగి అప్పగించాలని కోరుతున్నారు. ఆలయ భూముల రక్షణకు ప్రత్యేక చట్టం లేదా చర్యలు చేపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది.




ఆలయ భూముల్లో నిర్మాణాలు

**ప్రభుత్వ స్పందన:** ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల రక్షణపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత హామీలను అమలు చేస్తారా అనే విషయంలో ఉత్కంఠ నెలకొంది.

**తీర్మానం:** భక్తులు, భూమి పట్ల సంబంధిత చారిత్రక హక్కులు నిలబెట్టే చర్యల కోసం రెవెన్యూ, దేవాదాయ శాఖలు మరియు ప్రభుత్వం చురుకైన పాత్ర పోషించాలని ఆశిస్తున్నారు. ఇది కేవలం భూముల రక్షణ మాత్రమే కాకుండా, చారిత్రక మరియు ధార్మిక విలువల పరిరక్షణకు అవసరం.



# మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే బుయ్యాని

- సీఎం రేవంత్ రెడ్డితో సన్నిహిత సంబంధంతో తాండూరు అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- మాజీ కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా



యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 27): మండలం తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అభివృద్ధి ప్రదాత మచ్చలేని మహానాయకుడు ప్రజలతో మమేకమై అభివృద్ధిలో ముందుకు సాగుతున్న మహానేత ఎమ్మెల్యే అన్ని మాజీ కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రజలుతో మమేకమై ముందుకు సాగుతున్నారు. ఎమ్మెల్యే ఒక విజినరీ నాయకుడు తన లక్ష్యసాధన కోసం అహర్నిశలు కృషి చేసి దాన్ని సాధించడంలో అవసరమైన చాణక్యాన్ని ప్రదర్శించగలిగే అపర మేధావి, తాండూరు నియోజక వర్గాన్ని రూపు రేఖలు మార్చాలన్నే ఒక దృఢ సంకల్పంతో శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసి అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తాండూరు గత ఐదేళ్లు అభివృద్ధికి నోచుకోలేక అల్లాడిపోయింది. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకొని ముందుకు తాండూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి ఆహర్నిశలు నిద్రాహారాలు మాని పనిచేస్తున్న నాయకుడు అన్నారు. సంవత్సరంలోనే పరిపాలన దిశగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి మచ్చలేని మహా నాయకుడిగా ముందుకు సాగుతున్నాడని పిలిస్తే ప్రజలకు నేనున్నానంటూ భరోసానిస్తూ వారంలో నాలుగు రోజులు తాండూరు లోనే ప్రజలకు సమయం ఇస్తున్న నాయకుడని కొనియాడారు ప్రతిపక్షం విపక్షం అనేది లేకుండా ప్రజల పక్షాన పని చేస్తున్నారని అన్నారు వందల కోట్ల రూపాయలను తాండూర్ అభివృద్ధికి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ అహర్నిశలు సబ్బంణ వర్గాల ప్రజల కోసం పనిచేసే నాయకుడు అన్నారు. డిసెంబర్ 7న ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు చేపట్టి సంవత్సరకాలాన్ని పూర్తిచేసుకొబోతున్న సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు మరో నాలుగు సంవత్సరాలలో తాండూరు రూపురేఖలు మార్చే దిశగా అడుగులువేయాలని అయన ఆకాంక్షించారు.

# అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టిన కారు

- ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

శామిర్‌పేట,మేజర్ న్యూస్(నవంబర్ 27): తుర్కపల్లి లోని జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారుజామున అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన కారు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు తగిలాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, నగరానికి చెందిన నలుగురు స్నేహితులు ఫర్హాన్ మహమ్మద్ అన్సారి (23), షాకీర్, రిజ్వాన్, అబ్దుల్లా కలిసి అద్దె కారులో (టీఎస్ 11 ఈడబ్ల్యూ 3209) హైదరాబాద్ నుంచి కొండ పోచమ్మ రిజర్వాయర్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు అతి వేగం మరియు అజాగ్రత్త వల్ల మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామ పరిధిలో అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఫర్హాన్ మహమ్మద్ అన్సారి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ షాకీర్ సహా రిజ్వాన్ మరియు అబ్దుల్లాలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారు.



పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజలు, వ్యాపారస్తులు కొత్తవారితో అప్రమత్తంగా ఉండాలి

## శామిర్ పేట సీఐ శ్రీనాథ్




శామిర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 27): బీదర్, గుల్బర్గా ప్రాంతాల నుంచి గ్యాంగ్ స్టర్‌లు నగర శివారు ప్రాంతాల్లో సూట్లు, వెచ్చటి దుప్పట్లు, బెడ్ షీట్లు తదితర వస్తువులు అమ్ముతున్నట్లు నటిస్తూ రెక్కీ నిర్వహిస్తున్నారని శామిర్ పేట సీఐ శ్రీనాథ్ హెచ్చరించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో, ఈ ముఠాలు చౌకైన వస్తువులు విక్రయించే పేరుతో కాలనీల్లో గృహాలు, షాపుల్లో ప్రవేశించి దొంగతనాలకు పాల్పడ తాయని తెలిపారు. ప్రజలు, వ్యాపారస్తులు అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, ఇంట్లోకి అనుమానాస్పద వ్యక్తులను ప్రవేశించనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసుల సూచనలను పాటించడంతో పాటు, ఈ సందేశాన్ని స్నేహితులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ హెచ్చరిక ప్రజల భద్రతను కాపాడడమే లక్ష్యమని సీఐ శ్రీనాథ్ తెలిపారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి, ఎంపీడీవో

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 27): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న బోజనం అందించాలని కొడంగల్ మండల ప్రత్యేకాధికారి, డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం కొడంగల్ మండలంలోని హస్నాబాద్ జడ్పీహెచ్ఎస్, పీఎస్ పాఠశాలలను డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్, ఎంపీడీవో ఉషశ్రీ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన కూరగాయలు, వంట సరుకులతో విద్యార్థులకు భోజనాలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# నాణ్యమైన భోజనం అందించాలి



అప్పాయిపల్లి పాఠశాలలో బియ్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 27): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ అన్నారు. బుధవారం కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి యూపీపీఎస్ పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్టోర్ రూంలో బియ్యం, కూరగాయలు, పప్పు, ఇతరాత్ర వస్తువులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశీలించారు.

---





నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు. మేడ్చల్ కలెక్టర్ గౌతం పోట్రు, అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం, కలెక్టర్‌ను కలసిన వారిలో మూడు చింతల పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామిడి శశిధర్ రెడ్డి, పొన్నాల మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్, కీసరి భాను తదితరులు పాల్గొన్నారు.

శామిర్ పేట,మేజర్ న్యూస్ (నవంబర్ 27)

# బీజేఎంసీలో ప్రభుత్వ స్థలాల అన్యాక్రాంతమా..?


▶▶ కబ్జాలను కట్టడి చేయడంలో వైఫల్యం చెందుతున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ▶▶ కబ్జాదారులు ఇచ్చే చిల్లర కోసం స్థలాల కాబ్జాకు సహకరిస్తున్నారంటూ ప్రజల నుంచి ఆరోపణలు ▶▶ కొంత మంది అధికారుల నిర్లక్ష్యంతో కబ్జాలకు గురవుతున్నాయంటూ ప్రజల మండిపాటు ▶▶ ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరుతున్న ప్రజలు




గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైన పట్టించుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. కార్పోరేషన్ పరిధిలో అసలే స్థలాల ధరలు ఆకాశంలో ఉండటంతో స్థలాలను ఎలాగైనా దక్కించుకోవాలనే ఉద్దేశ్యంతో కబ్జాలకు తెగబడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ అన్న తేడా లేకుండా కంటికి ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాలు చేస్తున్నారు. కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ సర్వే నెంబర్ 43 లో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైంది. హై కోర్టు తీర్పు సైతం బేఖాతరు చేస్తూ దర్జాగా కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలానికి ఎకనామం పెట్టారు. సర్వే నెంబర్ 43 లోని 22.27 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. గతంలో ఈ ప్రభుత్వ స్థలంలో కొంత మంది స్థానిక ప్రజా ప్రతినిధులు, రియాల్టర్లు కలిసి 3.22 ప్రభుత్వ స్థలాన్ని కబ్జా 61 ఇండ్లను నిర్మించారని సమాచారం. అప్పట్లో కొంత మంది ఈ స్థలాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో హై కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలను పట్టపగలే కబ్జా చేస్తే అధికారులు ఏం చేస్తున్నారని నాడు మొట్టికాయలు సైతం వేసింది. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని అధికారులను సైతం ఆదేశించినట్లు సమాచారం. కోర్టు ఆదేశాల మేరకు సర్వే ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ సర్వే నెంబర్ 43 సర్వే చేసి కొంత స్థలం డంపింగ్ యార్డుకు కేటాయించగా అందులో నుంచి 3.22 ఎకరాల భూమి కబ్జా గురైందని, అందులో 61 ఇండ్లను నిర్మించారని నివేదికను కోర్టుకు అందజేశారని తెలిపారు. ఇక నుంచి సర్వే నెంబర్ 43 లో అంగుళం స్థలం కూడా కబ్జా కాకూడదని స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. అప్పట్లో రెవెన్యూ అధికారులు ఖాళీగా ఉన్న స్థలంలో ప్రభుత్వ సూచిక బోర్డులను సైతం ఏర్పాటుచేసినట్లు స్థానికులు తెలుపుతున్నారు.

**హై కోర్టు ఆదేశాలను బేఖాతరు...!**

తాజాగా కార్పోరేషన్‌లోని ఓ కీలక అధికారితో కలిసి రియాల్టర్ 10 నిర్మాణాల స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలను పూర్తి చేశారని స్థానికులు తెలుపుతున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయగా వారు వెంటనే సర్వేనెంబర్ 43 లో ఏర్పాటు చేసిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని, వాటికి అనుమతులు ఎలా ఇచ్చారని కార్పోరేషన్ అధికారులకు నోటీసులు సైతం జారీ చేసినట్లు సమాచారం. ప్రభుత్వ స్థలంలో నిర్మించిన నిర్మాణాలను తొలగించాల్సిన అధికారులు కబ్జారాయులకు కోర్టును ఆశ్రయించమని సలహాలు ఇచ్చి కబ్జాలకు సహకరిస్తున్నారని స్థానికులు వివరిస్తున్నారు. కబ్జారాయులు కోర్టును ఆశ్రయించడంతో కూల్చివేతలు నిలిచిపోయాయి. ఇలా అధికారులు, కబ్జారాయులు కలిసి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కబ్జా చేసిన స్థలం కోర్టు పరిధిలోకి రావడంతో ఆ నిర్మాణాలను పూర్తి చేసి ఒక్కొక్క ఇంటిని రూ.కోటికి విక్రయించారని సమాచారం. ఈ నిర్మాణాలను పూర్తి చేయడానికి బీజేఎంసీ కార్పొరేటర్లకు సైతం రూ.40 లక్షల వరకు ఇచ్చారని తెలుస్తుంది. ప్రభుత్వ స్థలాలను బడాబాబులు దర్జాగా కబ్జా చేసి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం చేస్తుంటే అధికారులు చూస్తూ మౌనం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఓ సామాన్యుడు ప్రభుత్వ స్థలంలో చిన్నపాటి గదిని నిర్మించుకుంటే రెవెన్యూ అధికారులు, పోలీసు బందోబస్తులతో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కూల్చివేస్తారు. మరి బడాబాబులు పట్టపగలే వేల గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అడిగినంత ధనం ఇస్తే ప్రభుత్వ స్థలాన్ని కబ్జారాయులకు అంటగడుతున్నారని స్థానికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. సర్వే నెంబర్ 43 లో వివరాలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. గంధంగూడలోని సర్వే నెంబర్ 43 లో ప్రభుత్వ స్థలాన్ని ఉన్నత అధికారులు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.




**లంచాల కోసమేనా...?**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రభుత్వ స్థలాలు కుచించుకుపోవడంలో అధికారుల పాత్ర ఎంతో కీలకమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన సంబంధిత రెవెన్యూ విభాగం గుర్రు పెట్టి నిద్రపోతుందని, అందుకే రెవెన్యూ కళ్లు గప్పి మున్సిపల్ నుంచి అనుమతులు తీసుకొని నిర్మాణాలను చేపట్టి కబ్జారాయుళ్లు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. కబ్జాదారులు పడేసే చిల్లర కోసం కొంత మంది అధికారులు వ్యవస్థలను మేనేజ్ చేసి సహకరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరుతున్నారు.

# మాలలు వెనుకడుగు వేసేదే లేదు : చిక్కుడు గుండాలు



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 27): మాలలు అందరూ ఐక్యం అవుతున్నారని, వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో తగ్గేది లేదని మాల మహానాడు రాష్ట్ర నాయకులు చిక్కుడు గుండాలు అన్నారు. బుధవారం చౌదర్ పల్లి గ్రామంలో కాశమల్ల యాదయ్య పొలంలో డిసెంబర్ 1 వ తేదీన హైదరాబాద్ లో జరిగే మాలల సింహా గర్జన ఏర్పాట్ల పై మండల మాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న చిక్కుడు గుండాలు మాట్లాడుతూ... ఇక మాలలు వెనుకడుగు వేయబోరని, డిసెంబర్ 1 న మాలల గర్జన అందరికి సింహ గర్జన గా వినిపిస్తుందని , విని పించేలా మాలలు మళ్ల యొదులుగా తరలి రావాలని పిలుపునిచ్చారు. మౌనం వీడక పోతే మాలల భవిష్యత్ తారలు అంధకారంలో నెట్టి వేయబడుతాయని, ఎస్సీల కోసం ప్రత్యేకంగా రాసిన రాజ్యాంగం, కొంత మంది రాజకీయ స్వార్థం కోసం విబేదాలు సృష్టి%శీ%చి, నిమ్న జాతుల విడదీసి పాలన చేయాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అర్థం కానీ ఎంతో మంది మన సోదరులు వర్గీకరణ పేరుతో ఒకరిద్దరి స్వార్ధ%శీ% కోసం జాతిని మట్టు పెట్టాలని చూస్తున్నారని, ఇక వారి ఆటలు సాగవని మాలలు వర్గీకరణ వ్యతిరేక పోరాటం కోసం , తమ భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం నడుం బిగించారని, ఇక వెనుకడుగు వేసేదే లేదని చెప్పారు. డిసెంబర్ 1న హైదరాబాద్ లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు నేయోజకవర్గ ఇన్చర్జ్ లకుమల్లా మారయ్య , మాల మహానాడు రాష్ట్ర నాయకులు బండి కృష్ణ , హనుమండ్ల కృష్ణా , జి రాములు , శశికళ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 27): ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన పర్వతాలు యాదవ్ (55) సైకిల్‌పై షాబాద్ మండలం కక్కులూరు గ్రామంలోని తన బంధువుల ఇంట్లో అంత్యక్రియలకు వెళ్లి సాయంత్రం గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యాడు. ఈ క్రమంలో మొగిలిగిద్ద గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో పర్వతాలు యాదవ్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆలయం

### కన్నుల పండువ గాఅయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం



చేవెళ్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 27)చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అయ్యప్ప దేవాలయ 17వ వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వ హించారు. అనంతరం మహా పడిపూజను కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్పను స్తుతిస్తూ భక్తులు ఆలపించిన గీతాలు, భజనలు అలరించాయి. అయ్యప్ప శరణు ఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఎం ఎం కృష్ణన్ గురుస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. చేవెళ్ల గ్రామానికి చెందిన జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి స్వామివారి పడిని వేలంలో దక్కించుకున్నారు. ఇబ్రహీం పల్లి గ్రామానికి చెందిన పైండ్ల శ్రీనివాస్ రెడ్డి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అయ్యప్ప సేవా సమితి, సన్నిధానం స్వాములు, మండలంలోని అన్ని గ్రామాల అయ్యప్ప మాలధారణ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగుల హామీలను విస్మరించిన ప్రభుత్వం

### బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్



చేవెళ్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 27)నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, క్రియాశీల సభ్యత్వ నమోదుకు సంబంధించి యువమోర్చా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్, జాబ్యాలెండర్ తదితర హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై గ్రామాల్లో యువమోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల 1 నుంచి 5 వరకు ప్రతి మండల కేంద్రంలో బైకు ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. అలాగే భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామ గ్రామాన యువమోర్చాను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని చెప్పారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైనింగ్ సెల్ కన్వీనర్ సుధీంద్ర శర్మ, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి విఘ్నేష్, భాజపా మండల ప్రధాన కార్యదర్శి అత్తిల్లి అనంతరెడ్డి, యువ నాయకులు డాక్టర్ మాల్గారి వైభవ్ రెడ్డి, సీతారాంరెడ్డి, మధుకర్ రెడ్డి, శ్రీకాంత్, మహేష్, బండారి చంద్రశేఖర్ రెడ్డి, చేగూరి ప్రవీణ్, భాస్కర్, భార్గవ్ రెడ్డి, శ్రీతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వృద్ధుడు మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 27):అనారోగ్యంతో బాధపడుతూ గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం. ఎర్రకుంట క్రాస్ రోడ్డు సమీపంలో ఓ గుర్తు తెలియని వృద్ధుడు (75) అనారోగ్యంతో బాధపడుతుండగా, బాలాపూర్ పోలీసులు ఆ వృద్ధుడిని ఈనెల 26న మంగళవారం సాయంత్రం 6గంటలకు ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు తరలిస్తుండగా, మార్గమధ్యలో చనిపోయాడు. చనిపోయిన వ్యక్తి బ్లూ కలర్ షర్ట్, లైట్ గ్రీన్ బట్టలు ధరించి ఉన్నాడు. ముస్లిం మతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. సంబంధించిన ఎవరైనా వ్యక్తులు ఉంటే బాలాపూర్ పోలీసులను సంప్రదించాలని, లేదా 8712578850, 8712662366 నెంబర్లకు ఫోన్ చేయాలని బాలాపూర్ పోలీసులు కోరారు.

## మేడ్చల్, శామీర్పేట్‌లో ప్రజాపాలన కళా యాత్ర




మేడ్చల్,మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024"లో భాగంగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రావలకోల్, సైదోనిగూడ, సోమారం, యాడారం, మురహరిపల్లి, లాల్ గాడిమలక్పేట్ గ్రామపంచాయతీ పరిసరాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు బుధవారం ప్రజా పాలన కళా యాత్ర నిర్వహించాయి. ఈ యాత్రలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాస్, పద్మ, ఇతర గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేసిన ఎంపీడీవో మహేష్ బాబు




దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ః దోమ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు కేజీబీవీ విద్యార్థినిలకు రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఉపన్యాస పోటీ నందు మొదటి రెండవ మూడవ బహుమతులు గెలుపొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు నెహ్రూ యువ కేంద్ర వికారాబాద్ వారిచే బహుమతులు ఇవ్వడం జరిగినది. మొదటి బహుమతిగా అనిల్ కుమార్, రెండవ బహుమతి శిరీష,మూడవ బహుమతి వైష్ణవికి బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రూప దేవి, కళాశాల సిబ్బంది రాములు, గంగం విద్యా రెడ్డి, లక్ష్మయ్య, సువర్ణ ఈజీఎఫ్ సిబ్బంది నర్సింలు, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్ ప్రారంభ పూజలో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి



మెడికల్ షాప్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ః

వైద్యులకుఅందుబాటు లోనే మెడికల్ దుకాణాలు ఉంటే చికిత్సలకు వచ్చే వారికీ అనుకూలంగా ఉంటుంది అని దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం దోమ మండల కేంద్రం లోని ఆటో స్టాండ్ దగ్గరి దుకాణాల సముదాయంలో ఉన్న ఆర్ ఎంపీ వైద్యులు భాగ్య ప్రతమ చికిత్స కేంద్రం లో సంతోష్ మెడికల్ షాప్ నూతనంగా ప్రారంభం అయింది మెడికల్ షాప్ వైద్య కేంద్రం నిర్వాహకులు సంతోష్.భాగ్య దంపతులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌తో పాటు స్థానికులు బుచ్చిరెడ్డి,నరేందర్ రెడ్డి, వేణు, విష్ణు,అర్చకులు శేషాద్రి,పంతులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు



యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 27)ః

మండలం పరిధిలోని చెన్నారం గ్రామంలో రైతు పవన్ రెడ్డి పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు వానాకాలంలో సీజన్‌ల అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయాలని జాతీయ పత్తి పరిశోధన సంస్థ నిర్ణయించుకుంది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేంద్రం,తాండూర్ వారి ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ వారి ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు పై ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ టి.లక్ష్మణ్ మాట్లాడుతూ...ఈ పద్ధతిలో సాగుకు తేలికపాటి నేలలు చాలా అనుకూలమని తెలియజేశారు గత కొన్ని సంవత్సరాలుగా పత్తి దిగుబడి నిలకడగా ఉందని, దీనిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులకు సూచించారు.సాధారణ పత్తి సాగులో కూలీల కొరత తీవ్రంగా ఉందని కావున అధిక సాంద్రతలో యాంత్రికరణతో పత్తి విత్తుకోవచ్చని, దీని వలన విత్తనాలు సరైన లోతులో విత్తడం వలన మొలక మంచిగా వస్తుందని, అలాగే సరైన దూరం వరసల మొక్కల మధ్యన 90 15 సెంటీ. మీటర్ల దూరంతో వితుక్కోవచ్చని వివరించారు. అలాగే అధిక సాంద్రత పత్తిలో చేపట్టాల్సిన కలుపు యాజమాన్యం పెరుగుదల నియంత్రణ మందుల గురించి, ఎరువుల మోతాదు గురించి, నీటి యజమాన్యం గురించి రైతులకు వివరించారు,అధిక సాంద్రత పద్ధతిలో పంట కాలం త్వరగా పూర్తయి జనవరి మాసంలో రెండో పంటగా పెసర,మినుములు వేసుకొని రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త యమున,అధిక సాంద్రత పత్తిలో ఆశించే తెగుళ్ళైన వేరు కుళ్ళు తెగులు,ఎండు తెగులు,తలమాడు తెగులు అలాగే వివిధ రకాల ఆకుమచ్చ తెగుళ్ళ లక్షణాలు, వాటి యజమాన్య చర్యలను రైతులకు వివరించారు అలాగే పత్తిలో వాడాల్సిన లింగాకర్షణ బుట్టల గురించి వాటిని పొలాలలో ఏ విధంగా అమార్చుకోవాలని వివరించారు అలాగే రైతులకు అధిక సాంద్రత పత్తి అనువైన రకాల గురించి,వాటి గుణగణాల గురించి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన వివిధ సందేహాలకు శాస్త్రవేత్తలు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ - 1 కేశవ కృష్ణ,రత్నమాల,మాజీ సర్పంచ్ శివ కుమార్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కోటపల్లి అభివృద్ధికి కృషి చేయండి

### తాండూరు ఎమ్మెల్యేను కలిసిన కోటపల్లి నాయకులు



ఎమ్మెల్యేను కలిసిన కోటపల్లి నాయకులు

కోటపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః కోటపల్లి అభివృద్ధికి సహకరించాలని తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డిని కోటపల్లి నాయకులు వేడుకున్నారు. బుధవారం తాండూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి కోటపల్లి లో ప్రధానంగా అవసరమున్న మూడు సమస్యలపై వినతి పత్రం అందించారు. ఇచ్చిన వినతి పత్రంలో 20 గ్రామాలకు కేంద్ర బిందువుగా ఉన్న కోటపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు కళాశాల నిమిత్తం వికారాబాద్, తాండూరు, మరుపల్లి కి వెళ్లి చదువుకోవాలంటే ప్రతినిత్యం 25 నుండి 30 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది ఈ ప్రధానమైన సమస్యను పరిష్కరించేందుకు కోటపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేస్తే కోటపల్లి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు న్యాయం జరుగుతుందని, అలాగే అన్ని గ్రామాలకు కేంద్రంగా ఉన్న కోటపల్లి మండల కేంద్రంలో 108 వాహనం లేకపోవడం వల్ల అనారోగ్య పరిస్థితులు ఏర్పడినప్పుడు జనాలకు ఇబ్బంది అవుతుంది కాబట్టి మండల కేంద్రంలో 108 వాహనం మంజూరి చేయగలరని, కోటపల్లి మండల కేంద్రంలో ఉన్న పశువుల దవాఖాన పూర్తిగా శిథిలావస్థకు చేరింది, మరమ్మతులు చేపట్టి ఒక పశువైద్యాధికారిని నియమించాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కోటపల్లి మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ జంగం, సర్వర్, సిరాజ్, పలువురు యువ నాయకులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పకడ్బందీగా నిర్వహించాలి

### వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రెవిన్యూ అధికారులు వేణు, శివ చరణ్

యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 27)ః మండలం పరిధిలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు జుంటుపల్లి,అక్కంపల్లి, బెన్నూరు,యాలాల్,దేవనూరు రాస్నం,అన్ని వరి కేంద్రాలను ఆర్ఐ, వేణు, శివచరణ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... పలు గ్రామాలలో ఏర్పాట్లు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరం మేరకు కొనుగోలు పూర్తి బాధ్యతతో సక్రమంగా కొనుగోలు జరిగే విధంగా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు టెంట్,తూకపు ,తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్,టార్పాలిన్ లు,అందుబాటులో ఉంచాలని సూచించారు.



కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని,ట్యాబ్ లో ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు పలు కీలక సూచనలు చేశారు .ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని,అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో దొడ్డు రకం వరి ధాన్యం, కొనుగోలు కేంద్రాలు వేరువేరుగా ఏర్పాటు చేశారు.

# పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ః మండలపరిధిలోని విద్యాధికారి వెంకట్, కొత్తపల్లి గుండాల తండా దాదాపూర్, ప్రాథమిక పాఠశాల లను సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో శుభ్రంగా వడ్డించాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో పాటుగా కలిసి భోజనం చేశారు. విద్యార్థుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మెరుగైన బోధన అందివాలని సూచించారు.అంకిత స్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థులకు బ్యాగులు, టైలు బెల్టులు, ఐడి కార్డులు, అంకిత స్వచ్ఛంద సంస్థడిస్టిక్ కోఆర్డినేటర్ మంగలి ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిచ్చారు. ఈ కార్యక్రమంలో దాదాపూర్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు అమర్నాథ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి మొగులయ్య గ్రామపంచాయతీ సిబ్బంది వైద్య సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సిఆర్పి రఘు సింగ్,తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణలో పల్లెప్రగతికి సిక్కిం ప్రజాప్రతినిధుల ప్రశంసలు

**– సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి**






కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని సిక్కిం రాష్ట్రంలోని వివిధ గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు ప్రశంసించినట్లు కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం రాజేంద్రనగర్ జాతీయ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ సమావేశ హాల్లో నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలలో సిక్కిం ప్రజాప్రతినిధులతో పాటు తాను పాల్గొన్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణలోని గత గ్రామపంచాయతిల పాలకవర్గం ఆధ్వర్యంలో పల్లే ప్రగతి ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల గురించి శిక్షణకు హాజరైన సిక్కిం రాష్ట్రంలోని వివిధ గ్రామపంచాయతిల సర్పంచ్‌లకు వివరించినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి చెప్పారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ, తడి చెత్త,పొడి చెత్త వేరు విధానం, ఇంకుడు గుంతల నిర్వహణ, పల్లెప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామ నిర్మాణాలు, గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపు తదితరాల గురించి వారికి క్షుణ్ణంగా వివరించినట్లు ఆయన వెల్లడించారు. గ్రామాలను ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ప్రజలందరితో కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకున్నందున్నే తమ గ్రామపంచాయతిలు అభివృద్ధిలో ముందున్నాయని తెలిపినట్లు ఎల్.ఎన్.రెడ్డి పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రొఫెసర్ అంజన్‌కుమార్ బాంజియా, అసోసియేట్ ప్రొఫెసర్ రవిబాబు, సిక్కిం గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు తదితరులు పాల్గొన్నారని లక్ష్మినర్సింహ్మారెడ్డి వివరించారు.

# దండు బాట కబ్జా...ఎంఆర్‌ఓ కార్యాలయం ముట్టడి



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 27 ) :షాబాద్:మండల పరిధిలోని ఎస్ సి కాలని కి చెందిన బ్యాగారి జంగయ్య,కుటుంబ సభ్యులు కలసి సర్వే నం 3,4 మధ్యలో గల,నీటి పారుదల శాఖ కు సంబంధించిన భూమి మరియు నక్ష బాటను కబ్జా చేయడం జరిగింది.ఈ భూమికి సంబంధించి అన్ని పత్రాలు దండు బాట గానే చూపించడం జరుగుతుంది.ఈ దండు బాట నిజాం నవాబుల కాలంనుంచి వుందని గ్రామ పెద్దలు చెబుతున్నారు.కానీ కబ్జాదారులు ఇవేమీ పట్టించుకోకుండా అక్రమంగా హద్దురాలు పాతడం జరిగింది.గ్రామ పంచాయితీ సెక్రటరీ కి పిర్యాదు చేసిన పట్టించుకోలేదు.బుదవారం ఉదయం కబ్జాదారులు దౌర్జన్యం గ్రామస్తుల మీద చేయి చేస్తున్నారు.పోలీసులకు ఫిర్యాదు చేసిన అంతంతమాత్రంగానే పట్టించుకుంటున్నారు.దీనితో గ్రామస్తులు మండల కేంద్రంలోని ఎంఆర్‌ఓ కార్యాలయాన్ని ముట్టడించి వినతి పత్రాన్ని అందజేశారు.తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేదిలేదని భీష్మించుకు కూర్చున్నారు. డిప్యూటీ తహశీల్దార్ రేపు విచారణ చేసి తగు న్యాయం చేస్తామని గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు వెనక్కి తగ్గారు.ఎంఆర్‌ఓ,గ్రామ పంచాయితీ సెక్రటరీ అధికారులు సమగ్రంగా విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# ఆధ్యాత్మిక భావాలు సమాజంలో శాంతికి దోహదం చేస్తాయి

**– కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్**




కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): ఆధ్యాత్మిక భావాలు, దైవచింతన సమాజంలో శాంతి వెల్లివిరిసేందుకు దోహదం చేస్తాయని కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్ర స్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. సమాజహితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరు భక్తిభావాలను అలవర్చుకోవాలని ఆయన కోరారు. కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి హనుమాన్ దేవాలయంలో మండలం, అర్ధమండల మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దశరథ్‌నాయక్ ముఖ్య అతిధిగా హాజరై మాలధారణ భక్తులు, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిష్ట నియమాలతో మాలధారణ చేయడం వల్ల ప్రవర్తనలో మార్పు చేకూరి ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని చెప్పారు. భక్తిభావాల పెంపుకు తనవంతు సంపూర్ణ సహకారం ఎల్లవేళలా వుంటుందని దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలధారణ భక్తులతో పాటు నాయకులు మంగళపల్లి నర్సింహ్మా, చంద్రు, సేవ్య, రవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరయా లైఫ్‌స్పేసెస్ లిమిటెడ్ డిసెంబర్ 06న స్టాక్ స్ప్లిట్ రికార్డ్ డేట్‌ను ప్రకటించింది

ERAAYA Lifespaces Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఎరయా లైఫ్స్పేస్ లిమిటెడ్ తన 1:10 స్టాక్ స్ప్లిట్ కోసం డిసెంబర్ 06, 2024ని రికార్డ్ డేట్గా నిర్ణయించినట్లు ప్రకటించింది. కంపెనీ ప్రతి ఈక్విటీ షేర్ను 10 ఈక్విటీ షేర్లుగా విభజించనుంది. స్టాక్ స్ప్లిట్ నిర్ణయం, మరింత లిక్విడిటీని అందించి, షేర్ల కొనుగోలు సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో తీసుకుంది.ఇటీవల, కంపెనీ అనుబంధ సంస్థ ఎబిక్స్క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ ద్వారా 250 మిలియన్ రూపాయల వార్షిక కాంట్రాక్ట్ విలువతో బహుళ-సంవత్సరాల ఒప్పందాలను పొందింది. ఈ ఒప్పందాలు హెల్త్కేర్, ఇ-కామర్స్, అగ్రికల్చర్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ , టెలికాం వంటి రంగాల్లో వ్యాపార కార్యకలాపాలు, ప్రక్రియ నిర్వహణ, మరియు కస్టమర్ సేవలను మెరుగుపరచడం లక్ష్యంగా ఉన్నాయనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు.టాటా టెలీ బిజినెస్ సర్వీసెస్తో భాగస్వామ్యం ద్వారా సేల్స్ మరియు కస్టమర్ సర్వీస్ కార్యకలాపాలను మెరుగుపరిచిందన్నారు. భారతదేశంలోని ప్రముఖ హాస్పిటల్ చైన్ అయిన సహ్యాద్రి హాస్పిటల్స్తో ఒప్పందాలు చేసుకుందనీ ఇది ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఆపరేషన్లు, పేషెంట్ మేనేజ్మెంట్, మరియు సేవల డెలివరీను ఆప్టిమైజ్ చేయడంపై దృష్టి సారించిందన్నారు.ఎబిక్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ గార్గ్ మాట్లాడుతూ, భూపేష్ తాంబే నేతృత్వంలోని ఈ సి.జి.ఎస్, ఐ.టి, మరియు ఐ.టి. ఈ.ఎస్ రంగాల్లో బలంగా ఎదుగుతోంది. కస్టమర్-సెంట్రిక్ విధానం, కంపెనీ విజయానికి కీలకం, అని అభిప్రాయపడ్డారు.

# సి.ఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఏఎంసి నూతన చైర్మన్





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి నూతన చైర్మన్‌గా నియమితురాలైన యాట గీత బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా శంషాబాద్‌లో నిర్వహించిన శుభకార్యంలో వారు ముఖ్యమంత్రిని కలిసి శాలువాలతో సత్కరించి ఏఎంసి చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు యాట గీత కృతజ్ఞతలు తెలిపినట్లు వారు వివరించారు. అదే విధంగా అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణను హైద్రాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ్మాలు తెలిపారు. తమతో పాటు ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఖానాపూర్ మాజీ సర్పంచ్ బొజ్జ వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నట్లు వారు వివరించారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 27): రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బుధవారం మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల స్థాయిలో " పునరుత్పాదక శక్తి వనరులు" అనే అంశంపై పోటీలు నిర్వహించగా తెలంగాణ మోడల్ స్కూల్ చీమల వైష్ణవి 10 వతరగతి, చీమల వర్షిణి 9 వ తరగతి, జాపాల వర్షిత 8 వ తరగతి విద్యార్థినులు విజేతలుగా నలిచినట్లు ఎంఈవో నర్సింహ తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సహా పాఠ్య కార్యకలాపాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, హరీష్, సీఆర్‌పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 27): కాంగ్రెస్ నాయకులు పలు వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం శంషాబాద్‌లో జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడి కూతురు వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, నాయకులు పాల్గొని నూతన వధూవరును ఆశీర్వదించారు.